రిక్షాలో కూర్చున్న సీతారామయ్య తన క్వార్టర్సు వైపు ఒక్క సారి చూచి నిట్టూర్పు విడిచాడు. ఆ నిట్టూర్పులో సంతోషం ఉందో, విచారం ఉందో చెప్పటం కష్టం! రైల్వేలో ముప్పై ఏండ్లుగా స్టేషన్‌మాస్టర్ ఉద్యోగం చేసిన సీతారామయ్య ఈ నాడు రిటైరైనాడు. ఈ ముప్పై ఏండ్ల కాలంలో ఎక్కువ కాలం ఆయన జీవితం ఒంటిగానే గడిచిపోయింది. భార్యాబిడ్డల మధ్యకు చేరుకుంటున్న సీతారామయ్యకు ఏదో తెలియని అనుబంధాన్ని తెంపుకు పోతున్నాననే విషాదం కలిగింది. అయితే భార్యాబిడ్డల రూపాలు మదిలో మెదిలి ఆ విషాదాన్ని తుడిచివేశాయి.




# ముక్కటెద్దు

సీతారామయ్యను అందరూ అదృష్టవంతుడనే అన్నారు. అవును! నిజమే, మరి! సికింద్రాబాద్‌లో ఆయన ఇల్లు కట్టించాడు. పెద్దమ్మాయి సుబ్బలక్ష్మికి పెండ్లి చేశాడు. పెద్దవాడు వెంకటేశ్వర్లుకు రైల్వేలోనే టికెట్ కలెక్టర్ ఉద్యోగం ఇప్పించాడు. మిగిలిన పిల్లలు ఇద్దరూ హేమ, రవి కాలేజీలో చదువుతున్నారు.

సీతారామయ్య సర్వీసంతా రోడ్‌సైడ్ స్టేషన్‌లలోనే గడిచిపోయింది. అందువల్ల చదువుకోసం సికింద్రాబాద్‌లో వేరుగా భార్య, పిల్లలను ఉంచక తప్పలేదు. వారిని వదిలి ఉండటం మొదట్లో కష్టమే అనిపించినా, పిల్లల భవిష్యత్తు కోసం మనస్సు నిగ్రహించుకున్నాడు. ఆ తరవాత పదహారేండ్లుగా ఒంటరి జీవితానికి అలవాటు పడిపోయినాడు. అప్పుడప్పుడు సెలవు పెట్టుకుని వచ్చి వారి మధ్య గడిపి పోయేవాడు. రిటైరైన తరవాత సికింద్రాబాద్‌లోనే స్థిర పడదామనే ఉద్దేశ్యంతోనే అక్కడ ఇల్లు కూడా కట్టించాడు.

ముప్పై ఏళ్ల చాకిరీ తరవాత ఈనాటి నుంచీ లభించనున్న విశ్రాంతి వల్ల ఆయనకు ఎవరో నెత్తిమీదనుంచి బరువు దింపుతున్నట్లనిపించింది.

• • •

సీతారామయ్య రిక్షా దిగి వాకిట్లో అడుగు పెట్టగానే ఆయనకు ఎవ్వరూ ఎదురు రాలేదు. రిక్షాకు డబ్బులిచ్చి హాలులోకి అడుగు పెడుతూండగా గలగల నవ్వులు వినిపించాయి. ఆయన మెల్లిగా, చప్పుడు చెయ్యకుండా లోపలికి వెళ్లి నిలబడ్డాడు. పిల్లలందరినీ చూడగానే ముడతలుపడి పీక్కుపోయిన ఆయన ముఖం వికసించింది.

అంతవరకు నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్న హేమ, రవి, కోడలు వసంత సీతారామయ్యగారిని చూడగానే ఒక్కసారిగా మాట్లాడ్డం ఆపి, నిస్తబ్దంగా ఉండిపోయారు. వసంత వెంటనే లేచి లోపలికి వెళ్లిపోయింది.

సీతారామయ్య నవ్వుతూ "ఏమిట్రా, రవీ! ఏమిటి హడావిడి?" అని అడిగాడు. హేమ వెంటనే అందుకుని "వాడిని అడుగుతారేమిటి, నాన్నా! నన్నడగండి, చెబుతాను! రాత్రి వాడు 'పూలరంగడు' సినిమా చూచి వచ్చాట్ట! అందులో పద్మనాభం ఆక్షన్‌ను ఇమిటేట్ చేసి చూపిస్తున్నాడు. అది సరేగాని మీరిప్పుడు ఏ బండికి వచ్చారు?" అంది.

సీతారామయ్య నవ్వుతూనే "నాగపూర్—హైదరాబాద్ పాసెంజర్‌లో వచ్చానే! అది సరేగాని అన్నయ్య ఏడే!" అన్నాడు.

ఈసారి రవి బదులు చెప్పాడు: "అన్నయ్యకు డే డ్యూటీ, నాన్నా! రేపు రెస్ట్! మీరు అలా ఉన్నారేం, నాన్నా! ఒంట్లో బాగాలేదా?"

"ఒంట్లో బాగాలేకేమిరా? బాగానే ఉంది!"

"ఏమో, నాన్నా! మీరు బాగా చిక్కిపోయారు! మొహం లోతుకు పీక్కుపోయింది."

"ముసలివాణ్ణి గదా, ముఖం పీక్కుపోక కళకళలాడుతూ ఎలా ఉంటుందిరా, వెర్రినాయనా! ఈ కబుర్లకేంలే గాని, మీ కాలేజీలో పాఠాలు బాగా జరుగుతున్నాయా?"

"బాగానే జరుగుతున్నాయి, నాన్నా!"

"ఈ టెరమ్ ఎగ్జామినేషన్స్‌లో మార్కులు ఎలా వచ్చాయిరా?"

"అన్నీ యాభైకి పైనే వచ్చినై, నాన్నా!"

ఇంతలో రమణమ్మ కాఫీ తీసుకొని వచ్చి ఆయనకు అందిస్తూ, "గడపలో అడుగు పెట్టారో లేదో ఈ చదువుల రామాయణం మొదలు పెట్టారేమిటండీ! ముందు కాఫీ తాగి మిగిలిన విషయాలు మాట్లాడండి!" అంది. సీతారామయ్య కాఫీ అందుకుని ఒక్క గుక్కతాగి "ఇందులో చక్కెర వేశావుటే" అన్నాడు.

"మీ సంగతే మరిచిపోయానండోయ్! హేమా! మీ నాన్నకు ఇంకొద్దిగా చక్కెర తీసుకొని వచ్చి వెయ్యమ్మా!"

హేమ చక్కెర తెచ్చి కాఫీలో వేసింది.

సీతారామయ్య కాఫీ తాగగానే కాఫీ గ్లాసు అందుకుంటూ రమణమ్మ "మన వెంకు మీ ఉద్యోగం మరో మూడేండ్లు పొడిగించడానికి అవకాశం ఉందని చెప్పాడే! నిజమేనా!" అంది.

సీతారామయ్య ఈ మాటకు రమణమ్మ వంక ఒకసారి చూసి "నిజమేనే! కాని ఇన్నాళ్లు చేసిన చాకిరి చాలదా అని ఎక్స్టెన్షన్‌కు పెట్టలేదు! వయసు మీద పడుతూంది గదే!" అన్నాడు.

"మీది మరీ చోద్యమండీ! అప్పుడే ఏం ముసలివారయ్యారని అలా మాట్లాడ్డం? ఆ మాట కొస్తే మా నాన్న సంగతే తీసుకోండి! ఆయనకు డెబ్బై ఏండ్లు పైబడ్డా వ్యాపారం అదీ స్వంతంగానే చూసుకుంటున్నాడుగా!"

"భలే బాగుందే నువ్వు మాట్లాడ్డం! అయితే నీ దృష్టిలో మీ నాన్న చేసే వ్యాపారమూ, నేను వెలిగించిన స్టేషన్ మాస్టర్ గిరీ ఒకటే నంటావు!"

"నే నేం మాట్లాడినా మీ రిలాగే మాట్లాడతారు లెండి!"

"ఇంతకూ నే నేం మాట్లాడానని అంత ఇదౌతావు?"

"ఏమీ లేదు లెండి! అది సరేగాని మీకు ఫండు ఎంత వస్తుందండీ?"

వాకిట్లో అడుగు పెట్టగానే మొదలు పెట్టిన ఈ సంభాషణ సీతారామయ్యకు చిరాకు కలిగించింది. "అప్పుడే నీ కీ వివరాలన్నీ దేనికే?"

"ఎందుకేమి టండీ! వెంకు అడిగితే చెప్పటానికి!"

"వాడికి దేనికి ఈ విషయాలు? అయినా వాడు అడగలేదా! నేను చెప్ప లేనా! నీ మధ్యవర్తిత్వం దేనికి?"

"వాడి కెందుకంటా రేమిటండీ! వాడిక్కాకపోతే మరెవరి క్కావాలి మన విషయాలు? వాడేగదా ఇకనుంచీ ఈ ఇంటికి యజమాని!"

తన భార్య మాటల తీరును చూసి సీతారామయ్య సంభాషణను ఇక పొడిగించ దలచలేదు. మారు మాటాడకుండా వెళ్లి వరండాలో మంచం వాల్చుకుని పడుకున్నాడు.

భార్య సంభాషణ సీతారామయ్య మనస్సును గాయపరచింది. పడుకొని ఉన్న ఆయన మనసు పరిపరి విధాలుగా ఆలోచించింది. ఇరవైతొమ్మిదేండ్ల నుంచీ పరిచయం ఉన్న రమణ ఈ నాడు తనకు పరాయి మనిషిగా కనిపిస్తున్నది. ఆమె ప్రవర్తన తనకు బాధాకరంగా

## అన్వేషి

ఉంది! ఎందుకని? ... ఎందుకనో ఆయనకు అర్థం కాలేదు. ఇలా ఆలోచిస్తూంటే ఆయనకు తెలియకుండానే నిద్ర పట్టేసింది.

ఆ నిద్ర నిద్ర సాయంత్రం అయిదున్నర వరకు ఆయన్ని లేవనీయలేదు. అయిదున్నరకు హఠాత్తుగా మెలకువ వచ్చింది.

వెంకటేశ్వర్లు డ్యూటీ నుంచి వచ్చినట్లున్నాడు. తల్లితో మాట్లాడ్డం వినిపించింది.

"కాదమ్మా! ఇంటి వ్యవహారాలు నువ్వు చూడకపోతే ఎవరు చూస్తారు?" అంటున్నాడు వెంకటేశ్వర్లు.

"ఇంటి సంగతి నేను చూడననటం లేదురా! పెద్దదాన్నయిపోయినా నా ఇంటిపనీ, వంటపనీ రెండూ చూసే ఓపిక లేదని చెబుతున్నానురా!"

"అయితే నన్నేం చేయమంటావో చెప్పమ్మా! చేస్తాను!"

"నువ్వేం చెయ్య నవసరం లేదురా! నీ ఆఫీసు పనితోటే నువ్వు సతమతమవుతుంటే ఇంటి పనులేం చూడగలవురా! వంటమనిషిని మాట్లాడరా! చాలు!"

> అందరికీ దూరంఅవుతూ అతగాడు అందరి వంక ఒక్కసారి చూశాడు. ఆ చూపులో కోపం లేదు. ద్వేషం అసలే లేదు. పొలంలో దున్నీ దున్నీ ఇంటికి వచ్చిన ఎద్దును మళ్ళీ బండికి కట్టడానికి బయలుదేరతీస్తే అది యజమాని వంక ఎలా చూస్తుందో అలా చూశాడు అతడు.

"సర్లేమ్మా! అలాగేలే!"

భార్య మాటలు వింటూ సీతారామయ్య ఆశ్చర్యంతో లేవకుండా పడుకొన్నారు. 'ఇంట్లో ఎంత మంది ఉన్నారు కాబట్టి అంత కష్టం! ఇన్నాళ్లనుంచీ అవసరం లేని వంటమనిషి ఈనాడే కావలసి వచ్చిందా! చేతికి అందివచ్చిన కూతురు, కోడలు ఉండగా వంట మనిషి ఎందుకు? చిత్రం! తన భార్య ఎంతలో ఎంతగా మారిపోయింది! మధ్యాహ్నం తన్ను "అప్పుడే ఏం ముసలివారయ్యా" రని అన్న మనిషేనా ఇప్పుడు ఇట్లా మాట్లాడ్డం! వెన కెవడో "తనదాకా వస్తేనే కాని తెలిసిరాదు" అన్న మాట నిజం!' ఇట్లా ఆలోచిస్తూ, సీతారామయ్య లేచి హాల్లోకి అడుగు పెడుతూండగా హేమ ఎదురైంది. "ఎక్కడికే అమ్మాయ్, బయల్దేరావు?" అని అడిగాడు.

హేమ నసుగుతూ "మా స్నేహితురాలి ఇంటికి వెళుతున్నాను, నాన్నా!" అంది.

"అవసరమైన పని ఏమన్నా ఉందా, తల్లీ!"

హేమ పని ఇరకాటంలో పడింది. "అంత అవసరమైన పనేం లేదు, నాన్నా! అలా కాసేపు మాట్లాడి వద్దామని."

"అలా అయితే నేను కాళ్లు, చేతులు కడుక్కుని వచ్చిందాకా ఉండమ్మా!" అంటూ సీతారామయ్యగారు లోపలికి వెళ్లారు.

తండ్రి తనను ఆపినందుకు హేమకు కోపం వచ్చింది. అయినా పైకి ఏమీ అనలేక దిగమింగుకుని అలాగే నిలబడిపోయింది. కన్న తండ్రిని ఏమనగలదు, పాపం! పైగా చదువుకొన్న పిల్ల!

సీతారామయ్య కాళ్లు, చేతులు కడుక్కుని మళ్లా వరండాలోకి వచ్చి మంచం మీద కూర్చున్నాడు. "ఇలా రామ్మా! నా దగ్గిర కూర్చో!" అని

హేమను పిలిచాడు. హేమ ముఖం చిన్నది చేసుకుని తండ్రి వెంబడి కూర్చుంది.

“హేమా! నువ్వు పెద్దదాని వయ్యావు! కాలేజీలో చదువుతున్నావు! ఇంట్లో విషయాలు ఏమన్నా గమని స్తున్నావా, అమ్మా!”

ఈ మాటలకు హేమ ముఖాన గంటు పెట్టుకుని “ఎందుకు నాన్నా!” అంది.

“ఎందుకేమిటి, తల్లీ! మీ అమ్మను చూడు! పెద్దదై పోతూంది! ఇంత వయస్సులో ఇంటి వ్యవహారమూ, వంట పనీ ఒక్కతే చూచుకొనగలదా! నువ్వు అప్పుడప్పుడూ అమ్మకు సహాయపడు తూండాలమ్మా! ఆ విధంగా ఇంటిపనికీ సహాయం చేస్తున్నదాని వవుతావు! వంటా అదీ నేర్చుకుంటావు!”

హేమ ఏమీ మాట్లాడలేదు.

“చూడమ్మా! మగాడు తిరగక చెడ్డాడు, ఆడది తిరిగి చెడింది అని మన కో సామెత ఉంది! పెండ్లీడు పిల్లవు! అందులో బస్తీల్లో ఒంటరిగా తిరగటం ఏమంత మంచిది కాదమ్మా! ఎక్కడి ఏమాత్రం పొరపాటు జరిగినా జీవితాంతం అనుభవించవలసి వస్తుంది! వయస్సు వచ్చిన నీకు ఈ విషయాలన్నీ చెప్ప వసరం లేదనుకొంటాను!”

తండ్రి తన స్వేచ్ఛకు వేస్తున్న సంకెళ్లకు హేమ లోలోపలే విసు క్కొంది. మాట్లాడకుండా లేచి లోపలికి పోతూంటే సీతారామయ్య మళ్లీ అన్నాడు: “ఇందాకా నేను చెప్పిన విషయం గుర్తుంచుకోమ్మా! రేపటి నుంచి నువ్వొక్క పూట, కోడలొక పూట వంట చేస్తూండండి! అమ్మకు కొంతైనా శ్రమ తప్పుతుంది!”

ఇంతలో వెంకటేశ్వర్లు స్నానంచేసి వరండాలోకి వచ్చి తండ్రిని చూసి, “ఇక్కడ కూర్చున్నారేం, నాన్నా! లోపల హాల్లో కూర్చోకపోయినారా!” అన్నాడు.

“మధ్యాహ్నం ఇక్కడ కూర్చున్నా నురా! అలానే నిద్ర పట్టేసింది! అది సరేగాని నీ ఉద్యోగం ఏమంటూందిరా!”

“నా ఉద్యోగం సంగతి మీకు తెలి యంది ఏముంది? స్ట్రిక్ట్‌గా పాసెం జర్సను పట్టుకుంటే బయటికి వచ్చి తన్నులు తినాలి. చూచీ చూడకుండా వదిలేస్తే ఆఫీసర్లచేత మాటలు పడాలి! అప్పుడప్పుడు ఈ పాడు ఉద్యోగానికి రిజైన్ చేసి ఇంకెక్కడన్నా చూచు కుందామా అనిపిస్తుంది.”

“అదేమిట్రా అలా అంటావ్! ఉద్యోగాలు దొరక్క అందరూ నానా తిప్పలు పడుతూంటే, నిక్షేపమంటి ఉద్యోగానికి నీళ్లు వదులుతానంటా వేమిట్రా!”

“ఏదో విసుగులో అలా అంటే, నిజంగా రిజైన్ చేస్తానా, నాన్నా!”

సీతారామయ్య నిట్టూర్చి “బతికిం చావురా, బాబూ!” అన్నాడు.

“ఈ విషయాలకేం గాని, నాన్నా, మీకు పి. ఎఫ్., గ్రాట్యుయిటీ మొత్తం ఎంత వస్తుంది?”

“అంతా కలిపి పదిహేను వేలదాకా వస్తుందనుకుంటున్నానురా! అంతా ఫిక్సెడ్ డిపాజిట్‌లో వెడదా మనుకుం టున్నాను!”

“ఫిక్సెడ్ డిపాజిట్ దేనికిలే, నాన్నా! ఆ డబ్బుతో మన ఇంటికి అప్‌స్టెయిర్స్ వేయిస్తే సులభంగా నూటయాభై అద్దె వస్తుంది!”

“ఇప్పుడు అప్‌స్టెయిర్స్‌కు తొందరేం వచ్చిందిరా! ముందు హేమ పెండ్లి చేసెయ్యాలి! ఆ తరవాత ఇంటిసంగతి చూద్దాం!”

ఇంటికి అప్‌స్టెయిర్స్ వేయించి ఆ అద్దె, తన జీతం, తండ్రి పెన్షన్‌లతో ఇంటిని దర్జాగా గడపాలని వెంకటేశ్వర్లు ఉద్దేశం! కాని తండ్రి అభిప్రాయం విని కించపడ్డాడు. వెంటనే ముఖం మాడ్చు కుని లోపలికి వెళ్లాడు. ఆ తరవాత సీతారామయ్య బజారువైపు వెళ్లారు.

సీతారామయ్య బజారునుంచి వచ్చే సరికి బాగా చీకటి పడింది. ఆయన హాలులోకి అడుగు పెడుతూండగా గుప్పున సిగరెట్ వాసన వేసింది. ఆయన వెంకటేశ్వర్లు గదిలోకి తొంగిచూచి, అలాగే మాట్లాడకుండా నిలబడి పోయాడు.

గదిలో వెంకటేశ్వర్లు స్నేహితులతో పేకాడుతున్నాడు. వాళ్లు సిగరెట్లు కాలుస్తూ ఆట తన్మయత్వంలో తమను తాము మరిచిపోయి ఉన్నారు.

సీతారామయ్య లోపలికి వెళ్లి “రవీ!” అని కేకవేశాడు. వెంకటేశ్వర్లు గదిలో నించే జవాబు చెప్పాడు, “రవి ఇంట్లో లేడు, నాన్నా! సినిమాకి వెళ్లాట్ట” అని.

ఆయన మరి మారు మాటాడకుండా గదిలో మంచం వాల్చుకుని ఆ చీకట్లోనే కూర్చున్నాడు. తన పిల్లల వ్యవహారం చూచిన ఆయన మనస్సు ఖిన్నమైంది. ఏమిటో ఆలోచిస్తూ అలానే కూర్చున్న ఆయన, మనిషి అలికిడికి ఉలిక్కిపడ్డాడు. రమణమ్మ గదిలోకి వచ్చి భర్తను చూచి “ఇదేమిటండీ! ఇక్కడ కూర్చున్నారు! వసంత గది ఇది! ఆ పిల్ల రెండుసార్లు పని ఉండి వచ్చి మిమ్మల్ని చూసి లోపలికి రాలేదు. వరండాలో కూచోకపోయినారా!” అంది.

“నాకు తెలీదులేవే!” అంటూ సీతారామయ్య లేచి వెళ్లాడు.

* * *

సీతారామయ్య మరునాటి రోజు తెల్లవారుజామున అయిదు గంటలకల్లా లేచి కాలకృత్యాలు ముగించుకుని వరండాలో పీటవేసుకుని కూర్చుని సుప్రభాతం చదవటం ప్రారంభించాడు. అప్పటికి ఎవ్వరూ నిద్ర లేవలేదు. వెంకటేశ్వర్లు పేకాడి రాత్రి 11 గంటలకు నిద్రపోయాడు. సినిమా నించి వచ్చిన రవి కబుర్లు చెప్పుకు పడుకునేసరికి పన్నెండయింది. ఇక రమణమ్మ గారి సంగతి సరేసరి! ఆమె ఉదయం పాలవాడి మేలుకొలుపులతో నిద్రనుంచి మేల్కొంటుంది.

సీతారామయ్య కంఠం శ్లోకం శ్లోకానికి గంభీరమై కొద్ది కొద్దిగా పెద్దది కాసాగింది. ఆయన ఒక విధంగా తన్మయతలో మునిగి ఉన్నాడు. సీతారామయ్యకు తన్మయత కలిగించిన సుప్రభాతం, నిద్రిస్తున్న వెంకటేశ్వర్లుకు చికాకు కలిగించింది. అతను విసుగ్గా వాకిట్లోకి వచ్చి “ఏమిటి, నాన్నా, ఇది! చుట్టుపక్కల వాళ్లు నిద్రపోతుంటారు గదా! అంత పెద్దగా చదవకపోతే కాస్త గొంతు తగ్గించి చదవకూడదా! ఇరుగు పొరుగు వాళ్లు ఏమనుకుంటారు?” అని గబగబా ఇంట్లోకి వెళ్లి పడుకున్నాడు. ఈ మాటలకు సీతారామయ్య నిర్విణ్ణు డైపోయి, జవాబు చెప్పకుండా శ్లోకాలు గొణగడం ప్రారంభించాడు. ఇంతలో రమణమ్మ వచ్చి అనునయంగా “ఇదుగో, చూడండి! వాడు రాత్రి పడుకునేసరికి పన్నెండు గంటలైంది. అందువల్ల అలా మాట్లాడాడు. పోనీ, కాస్త మెల్లగా చదవకపోయారా?” అని లోపలికి వెళ్లింది. సీతారామయ్య గొంతు ఆమెను కూడా మేల్కొల్పినా భర్త అయిన కారణంగా విసుగు చూపించలేకపోయింది.


భగవన్నుతి వలన సీతారామయ్య మన సుకు కలిగిన ఆనందం వాళ్లకేం తెలు స్తుంది! పాపం! అలసి సొలసి ఉన్న వాళ్ల మనసులకు నిద్ర ఒక్కటే ఆనం దాన్ని ఇస్తుంది.

సీతారామయ్య జన్మతః స్నేహశీలి. పరుషంగా మాట్లాడి ఇతరుల మన సును నొప్పించటం ఆయనకు తెలీదు. అందువల్లనే పిల్లలనుగాని, భార్యను గాని గట్టిగా మందలించి ఎరగడు. అటువంటి ఆయన మనసు ఈనాడు రమణమ్మ ప్రవర్తన మూలంగా గాయ పడింది. ఆమె ఎప్పుడు మాట్లాడినా ఆయనదే తప్పు అయినట్లుగా మాట్లాడుతుంది.

ఆ ఉదయం రమణమ్మ కాఫీ ఇస్తూ సీతారామయ్యతో “హేమ నేమన్నారేమి టండీ! అది విన్న సాయంత్రం నించీ మొహం ముడుచుకుని కూర్చుంది” అంది.

“ఏముందే దాన్ని అనటానికి! నీవు పెద్దదాని వయ్యావని నీకు పనీ పాటలో సాయం చెయ్యమన్నాను.”


“అమాత్రానికే అది ఎందుకు మూతి



“మా తాతగారు మహాయోధుడు. యుద్ధంలో ఆయన ఉపయోగించిన కత్తులూ అవీ చూస్తూంటే రక్తం పొంగి ఉత్సాహం పరవళ్లు తొక్కి కదనరంగంలోకి ఉరకా లనిపిస్తూ ఉంటుంది. కాని ...”

“కాని ఏమిటి?”

“మా తాతగారి కర్రకాళ్లు గుర్తుకు వచ్చేసరికి ఎక్కడి ఉత్సాహం అక్కడికే ...”



ఖాళీ బాట

ఫోటో—ఎస్. ఎస్. రావ్ (మద్రాసు–28)

ముడుచుకుంటుంది లెండి! మీరు ఇంకా ఏదో అనే ఉంటారు" అని రమణమ్మ ఇంట్లోకి వెళ్లింది.

తన ఇంట్లో తన పిల్లలమీద తనకు ఏ విధమైన అధికారమూ లేకుండా పోయింది. వాళ్ల మీది మమకారంతో మంచి మాట చెప్పినా అది చెడుగానే వారికి తోస్తున్నది. తల్లికే ఆమాత్రపు గ్రహింపు లేకపోతే ఇక పిల్లలకేం ఉంటుంది?

ఒకప్పుడు ఈ భార్య కరస్పర్శతో తన మనసు పరవశించిపోయేది. "మీరే నా సర్వస్వం" అని తనను ఆరాధించిన మనిషి ఈ నాడు ఏ విధంగా మారిపోయింది! చిత్రం! ఏ రమణ చిరునవ్వుల జ్ఞాపకాలతో తను పదిహేనేళ్లపాటు ఒంటరిగా జీవితాన్ని వెళ్లబుచ్చాడో, ఆ రమణ ఈ జీవిత ప్రవంతిలో ఎక్కడో తప్పిపోయింది. ఈ నాడు తనకు కనిపిస్తున్న రమణ మరో స్త్రీ! ఈవిడకు కుటుంబం కోసం జీవితాన్ని నష్టపరుచుకున్న భర్తపై ఏమాత్రం సానుభూతి లేదు. ఈవిడలో సున్నితమైన మనసూ, సుకుమారత్వమూ మృగ్యమైపోయినై. ఈనాడు ఈవిడ ముఖంలో చిరాకు తప్ప మరేమీ కనిపించటం లేదు. కదిలిపోతున్న జీవితం మనుషుల్లో కానరాని మార్పులు తెస్తుంది.

ఆ మధ్యాహ్నం వంట వసంత చేసింది. ఆ వంట రుచి చూసిన వారెవ్వరూ ఆ పిల్లను జన్మలో ఇక వంట చెయ్యమనరు. సీతారామయ్య మాట్లాడకుండా భోజనంచేసి వెళ్లాడు. హేమ, రవి సణుగుతూ సగం తిని, సగం తినకుండా వెళ్లారు. ఒంటి గంటకు బజారునించి వచ్చిన వెంకటేశ్వర్లు ఒక ముద్ద రుచి చూచి పళ్లాన్ని వెనక్కి నెట్టాడు.

"ఎవరమ్మా ఈ పూట వంటను తగలపెట్టింది? రుచీ పచీ లేని ఈ తిండి తినడం నా వల్ల కాదు."

అక్కడే ఉన్న వసంత "నేనే చేశాను. ఏం వచ్చింది నా వంటకు? మామగారు తిని వెళ్లారుగా!" అంది.

"అయితే నువ్వేనా ఇలా చేసింది! అసలు నిన్నెవరు చెయ్యమన్నారు వంట? అమ్మ ఉందిగా?"

"అమ్మగారు పెద్దదయిపోతూందని మామగారు నన్నొక పూటా, హేమనొక పూటా వంట చెయ్యమన్నారుట! రాత్రి హేమ చెప్పింది. అందుకని ఈ పూట నేను చేశాను!"

"బాగుంది! నాన్నగారికి పెద్దవారయ్యే కొద్దీ మంచి ఆలోచనలే వస్తున్నాయి. అమ్మ తను వంటపని చెయ్యలేనని నిన్ననే నాతో చెప్పింది! వంటమనిషి కోసం చూస్తున్నాను. ఇంతలోపల ఏం మునిగిపోయింది! వసంతా! హేమను రాత్రికి వంట చెయ్యవద్దన్నానని చెప్పు! అమ్మా! రేపో, ఎల్లుండో వంటమనిషి వస్తుంది! ఈ లోపల హోటల్లో అయినా తింటాను గాని, ఈ రుచీపచీ లేని తిండి మాత్రం తినలేను!" అని వెంకటేశ్వర్లు పళ్లెంలో చెయ్యి కడుక్కునిలేచి వెళ్లాడు.

ఆ తరవాత రమణమ్మ వెంకటేశ్వర్లుకు ఎలాగో నచ్చచెప్పి, మళ్లా తనే వంట చేసి పెట్టి పంపింది.

ఆ సాయంత్రం సీతారామయ్య భార్య నడిగాడు—"వసంతకు వంట చెయ్యటం రాదా ఏమిటే?" అని.

"వంట చెయ్యటం ఎందుకు రాదు! లక్షణంగా వచ్చు!" అని జవాబిచ్చింది ఆమె.

"మరి పొద్దున అలా చేసిందేం?"

"చెయ్యటం ఇష్టంలేని వాళ్ళు మరి ఎలా చేస్తారనుకున్నారు! అయినా నాకు తెలీక అడుగుతాను కాని, ఇంటి వ్యవహారాలు మీ కెందుకండీ! వంటా వార్పూ మేం చేసుకోలేమా! మీరు చేసిన పనివల్ల వాడు పొద్దున తిండి తినకుండా వెళతానన్నాడు! నేనే ఏదో బతిమిలాడి భంగపడి వంటచేసి పెట్టి పంపాను!"

సీతారామయ్య దెబ్బతిన్నట్లుగా భార్య వంక చూశాడు. తన భార్య, పిల్లల దృష్టిలో తనకు సంపాదనార్హత తప్ప

మరో అర్థం లేదు. ఏ వ్యక్తి కారణంగా తన భార్య సంఘంలో గౌరవాదరాలు పొందగలుగుతున్నదో ఆ వ్యక్తికి రెండు పూటలా ఇంత తిండి పెట్టడంతో ఆమె తన బాధ్యత తీరిం దనుకొంటున్నది. ఆమెకు పిల్లలు, ఇల్లు తప్ప మరో ధ్యాస లేదు. తను ఆమె జీవిత చక్రానికి కేంద్ర బిందువు కాలేదు. తనకు తన పరిధిలో జీవించటం తప్ప గత్యంతరం లేదు.

అందువల్లనే ఆయన ఆ ఇంటి వాతావరణంలో ఇమడలేక పోతున్నాడు. ఆయనకు ఆ ఇంటిలో తన ఉనికి నిరుపయోగమైనదిగా కనిపించసాగింది. తన బాగని చెప్పుకొనడానికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నా ఆయన ఈ నాడు ఏకాకి! వరండాలోనే ఉన్న తన మంచంవల్ల ఆ ఇంటికి ఎంత ఉపయోగముందో తనవల్లా అంతే ఉపయోగమే మోనని ఆయనకు తోచింది. వరండాలో ఉన్నవన్నీ నవారు మంచాలే! వాటి మధ్య తన నులక మంచం ఉండటం ఆయనకే వికారంగా తోచింది.


తాను తన బిడ్డలకోసం తన సుఖాన్ని వదులుకొని పెద్ద పొరపాటు చేసినట్లు ఆయన కనిపించింది. తానుకూడా వీళ్ల మధ్యనే ఉన్నట్లయితే వీళ్ళలా తయారయ్యే వారు కారేమో ననిపించింది. తన కష్టసుఖాలు వీళ్ళు గమనించకపోతే వచ్చిన బాధేం లేదు. కాని భవిష్యత్తును గురించి ఆలోచించకుండా ప్రవర్తిస్తున్న రవి, హేమ, వారిని సమర్థిస్తున్న తన భార్య — వీరి ప్రవర్తనే తనకు కష్టం కలిగిస్తున్నది. వీరి భవిష్యత్తే మవుతుందో నన్నదే తన బాధ. తన భార్య ధ్యేయం ఇంటి పెత్తనం వెలాయించటం! ఇంటి కోడలు వసంతకు కబుర్లు చెప్పటం ఇష్టం! వెంకటేశ్వర్లు సంసార్ల కొంపలో ఏం జరిగినా తప్పుగా తోచదు. రవి వారానికి నాలుగు రోజులు సినిమాకి వెళ్ళినా చదువు ప్రస్తావన తీసుకురాకూడదు. పెండ్లి కావలసిన హేమ పరాయి ఇండ్లలో ఎన్ని గంటలు గడిపినా అడ్డు పెట్టకూడదు. భగవాన్! ఏమిటీ మనుష్యులు!

హఠాత్తుగా సీతారామయ్య ఇక ఆ రోజునుంచి ఆ ఇంటి వ్యవహారాల్లో తల దూర్చకూడదనుకొన్నాడు. ఆ ఇంటి యజమానికి ఆ ఇంట్లో వరండాలో తప్ప మరో చోట స్థానం లేదని అనుకున్నాడు. అప్పటినుంచి రవి ఎప్పుడు సినిమాకి వెళ్ళినా అతన్ని గురించి వాకబు చేయ లేదు. హేమ ఎక్కడికి వెళ్ళినా అడ్డు చెప్పలేదు. భార్య కాఫీ తెచ్చి ఇచ్చినప్పుడు తాగాడు. అన్నం పెట్టినప్పుడు తిన్నాడు. రమణమ్మ, పిల్లలు సీతారామయ్యలో వచ్చిన మార్పును గమనించారు. కాని, వాళ్ళు అదేమీ పట్టించుకోలేదు. వారికి కావలసింది కూడా ఆయన అనవసర విషయాల్లో జోక్యం కలిగించుకోకుండా ఉండటమే!

* * *

సీతారామయ్య ఇంటి విషయాల్లో కలగజేసుకోకూడదు అనుకుంటూనే ఒకసారి జోక్యం కలిగించుకున్నాడు.

ఆ రోజు ఉదయం రమణమ్మ వచ్చి "చూశారా! ఈ పనిమనుషులతో వచ్చిన గొడవే ఇది! చెప్పా పెట్టకుండా




"చేతికి రుమాలు కట్టుకున్నావు. ఏమిటి విశేషం?"

"నాకు మతిమరుపు జాస్తి. ఆఫీసుకి వెళుతూంటే ఉత్తరాలు పోస్టు చెయ్యడం జ్ఞాపకం రావడానికి ఈ కట్టు కట్టింది మా ఆవిడ."

"పోస్టు చేశావా, మరి?"

"మా ఆవిడ ఉత్తరాలు నాకివ్వడం మరిచిపోయింది!"

రాజయ్య పనికి ఎగగొట్టాడు. వీడితో నేను వేగలేనండీ! కూరగాయలకు డబ్బు లిస్తే మిగుల్చుకుంటాడు. బజారుకు పంపితే ఓ పట్టాన ఊడిపడడు. నెలకు పది రూపాయలు ఇస్తున్నా నెల్లో మూడు నాలుగు రోజులు నాగా పెడుతూంటాడు" అని విసుక్కొంది. ఆ విసుగు సాధారణంగా పనిమనుషుల మీద యజమానులనే వాళ్ళు చూపించే విసుగే! కాని ఈ విసుగును సీతారామయ్య వేరుగా అర్థం చేసుకున్నాడు.

తను ఇంట్లో తన భార్య, పిల్లలు తాహతుకు మించిన ఖర్చులు చేస్తున్నారు. పనిమనిషి లేకపోతేనేం? తాను ఊరకనే ఉంటున్నాడు గదా? బజారుకు పోయి ఇంటికి కావలసిన సరుకులు అవీ తెస్తుంటే తనకూ పొద్దుపోతుంది. ఇంట్లో కొంత ఖర్చూ కలిసి వస్తుంది.

ఇలా అనుకుని ఆయన మరునాటి రోజు రాజయ్యకు రావలసిన జీతం ఇచ్చి పని మానిపించేశాడు. ఇది జరిగినప్పుడు వెంకటేశ్వర్లు ఇంట్లో లేడు.

ఆ సాయంత్రం వెంకటేశ్వర్లు ఇంటికి వస్తూనే "రాజయ్యా!" అని కేకేశాడు. వసంత వచ్చి "మామగారు రాజయ్యను పని మానిపించేశారు" అని చెప్పింది. వెంకటేశ్వర్లు వెంటనే వంట ఇంట్లో ఉన్న తల్లి వద్దకు వెళ్ళి "అమ్మా! బరువు భారం మోసేవాణ్ణి నేనుండగానాన్నగారికెందుకు ఇంటిగొడవ? రాజయ్యను పని మానిపిస్తే రేపటినించి బజారు పన్లు ఎవరు చేస్తారు? ఆఫీసు పనీ, ఇంటపనీ అన్నీ నేనే చేసుకోవాలా ఏమిటి? నాన్నగారెందుకు ప్రతి విషయంలోను జోక్యం చేసుకుంటారు?" అన్నాడు.

రమణమ్మ "ఏమో నాకు తెలీదురా, నాయనా! రేపటినుంచీ బజారు పనన్నీ మీ నాన్నగారే చూస్తానన్నారు" అంది.

"బాగుందమ్మా! నాన్నగారు ఇక ఇంటిపనులకోసం బజారువెంట తిరుగుతూంటే నా స్నేహితుల మధ్య తల ఎత్తుకుని తిరగ నవసరంలేదు. ఊరికే కూర్చుంటే ఆయనకు మంచి ఆలోచనలే వస్తున్నాయి."

అక్కడే ఉన్న హేమ కూడా అందుకుని "అమ్మా! కాలేజీ నించీ చచ్చీ చెడీ వచ్చి అంట్లు తోమటం, కసువూడ్చటం నా వల్ల కాదు" అంది.

"అమ్మా! నాన్నగారిని కృష్ణా, రామా అనుకుంటూ హాయిగా ఒక చోట కూచుని ఉండమను. అంతేగాని ఆయనకు సంబంధించని విషయాల్లో జోక్యం కలిగించుకో వద్దని చెప్పు!" అని వెంకటేశ్వర్లు హాల్లోకి వచ్చాడు. హాల్లో తండ్రి ఎదురైనా పలకరించలేదు. అలా పార్కు వైపుకి వెళ్ళి, అప్పుడే హాల్లో అడుగు పెట్టిన సీతారామయ్య ఈ సంభాషణ అంతా విన్నాడు.

* * *

బుధవారం సాయంత్రం బజారు నించీ ఇంటికి వచ్చిన సీతారామయ్య భార్యను కేకపెట్టాడు. రమణమ్మ "ఏమిటండీ! పిలిచారా!" అంటూ వరండాలోకి వచ్చింది.

"ఏమీలేదు! ఊరికే కూర్చుంటే నాకూ ఏమీ తోచక మొన్న ఆఫీసులో ఎక్స్‌టెన్షన్‌కు అప్లికేషను ఇచ్చాను. ఆఫీసరు నన్ను ఎరిగున్నవాడే! రేపొద్దున ఆర్డర్స్ ఇస్తానన్నాడు. నేను రేపు మధ్యాహ్నం నాగపూర్ పాసెంజర్‌కు వెళతాను. నువ్వు కూడా బట్టలూ అవీ సర్దుకుని సిద్ధంగా ఉండు!"

రమణమ్మ భర్తవైపు వింతగా చూస్తూ "అదేమిటండీ! మీరు వెళ్ళడమైతే బాగానే ఉంది, కాని నే నెలా రాగలను? నేను వస్తే ఈ ఇల్లూ, పిల్లలూ ఏం కావాలి? అందులో హేమ పెండ్లి కావలసిన పిల్ల! రవి ఆలనా పాలనా ఎవరు చూస్తారు? ఇది మీ రేమైనా ఆలోచించారా?" అంది.

"అవునవును! నువ్వు వస్తే ఈ ఇల్లు ఎలా గడుస్తుంది? నువ్వు ఇక్కడే ఉండు. నేనే ఎలాగోలాగు సర్దుకుంటాను!" అంటూ సీతారామయ్య మంచం వాల్చుకుని పడుకుని కళ్ళు మూసుకున్నాడు.

గురువారం మధ్యాహ్నం సీతారామయ్య ఆఫీసునుంచి వచ్చేవేళకు, ఆయన పెట్టె, బెడ్డింగు హేమ, రవి శ్రద్ధగా సరి పెట్టి ఉంచారు. రమణమ్మ రాత్రి ఫలహారానికి చపాతీలు, బంగాళాదుంపల కూర పొట్లం కట్టి ఇచ్చింది. రాజయ్య రిక్షా పిలుచుకుని వచ్చాడు. రమణమ్మ, హేమ, రవి, వసంత అందరూ సీతారామయ్య గారితోపాటు వాకిట్లోకి వచ్చారు.

సీతారామయ్య రిక్షా ఎక్కుతూ అందరి వంకా ఒక్కసారి చూశాడు. ఆ చూపులో ద్వేషంకాని, కోపంకాని లేవు. పొలంలో దున్ని దున్ని ఇంటికి వచ్చిన ఎద్దును, మళ్ళా బండికి కట్టడానికి బయల్దేరతీస్తే ఎలా చూస్తుందో అలాగే చూశాడు సీతారామయ్య. ★